ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 27 సెప్టెంబర్ 2025
పేజీలు : 12

## మంచిర్యాల వద్ద నిండుగా పారుతున్న గోదావరి

మంచిర్యాల ,26,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )



మంచిర్యాల వద్ద గోదావరి నదిలో నీరు నిండుగా పారుతున్నది . గోదావరి నీరు మంచిర్యాల పట్టణం నది ఒడ్డు మెట్ల వరకు చేరి ప్రవహిస్తున్నది .పండుగ కావడం తో పట్నాన ప్రజలే కాకుండా ఇతర ప్రాంతల నుంచి వస్తున్నా భక్తులు నదిలో పుణ్య స్నానాలు చేస్తున్నారు .నది కి ఆనుకుని ఉన్న శివాలయం లో పోజలు చేసుకుని ఇళ్ళకు వెళుతున్నారు .ఇటీవల వినాయక చవితి నుంచి వర్షాలు పడినా నిమజ్జనం వరకు వర్షం ఆగి పోవడం తో 60 శాతం నీరు ఎండి పోయింది .ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి గేట్లు ఎత్తివేయడంతో అలాగే ,మల్లి కురుస్తున్న వర్షాల కారణంగా ఇక్కడ గోదావరి నదిలో నీరు నిండుగా పారుతున్నది .నీరు నిలువ ఉండకుండా పారుతున్డటంతో తిరిగి నీరు ఇంకి పోయే పరిస్థితులు యున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని సుందిళ్ళ వద్ద నీరు నిలువ ఉంటే ఇక్కడ కూడా నీరు పారకుండా స్థిరంగా నిలువ ఉండేది . సుందిళ్ళ వద్ద నీరు నిలువ కుండా పారుతుండ టం తో ఇక్కడి నీరు కూడా నిలువ ఉంచలేని పరిస్థితి .ఏది ఏమైనా ప్రస్తుతం మాత్రం గోదావరి నదిలో నీరు నిండుగా ఉండటం తో ప్రజలు, భక్తులు ఆనందంగా ఉన్నారు .

# ఉపాధి హామీ నిధుల దోపిడీ

## నకిలీ నివేదికలతో భారీ అవినీతి బహిర్గతం



కొమురం భీం జిల్లా ఎ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 26 క్రైమ్ రిపోర్టర్

ఉపాధి హామీ పథకంలో కూలీల రక్తం చెమట తాగేసిన అవినీతి మాఫియా బయటపడింది. ప్రజలకు పనులు కల్పించాల్సిన ఈ పథకాన్ని కొంతమంది అధికారులు సొంత సంపదలు కట్టుకునే దోపిడీ వేదికగా మార్చేశారు. అధికారుల దందా అసలు పనులు చేయకపోయినా, నకిలీ నకిలీ నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించారు. కూలీలు చేసిన అసలు పనులను గోప్యంగా దాచిపెట్టి, రికార్డుల్లో మాత్రం వేరే సంఖ్యలు, వేరే పనులు చూపించారు. ఈ విధంగా లక్షల రూపాయలు నిధుల దోపిడీకి గురయ్యాయి.

కూలీల పరిస్థితి


పనులు చేసి అలసిపోయిన తర్వాత వేతనాల కోసం కూలీలు నెలల తరబడి ఎదురు చూస్తున్నారు.
“మా చెమట వేతనాలను అధికారులు మింగేశారు” అంటూ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
వేతనాలు రాకపోవడంతో అనేక కుటుంబాలు అప్పులపాలు అవుతున్నాయి.
పేద కూలీలు పండుగలు జరుపుకోలేకపోతున్నారు, పిల్లల చదువులు ఆగిపోతున్నాయి.

?? ప్రజల ఆవేదన

గ్రామాల్లో కార్మికులు ఇలా ఆగ్రహంగా స్వరమిస్తున్నారు:
“మా చెమటతో వచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలి. ఈ అవినీతి బాబులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇకపై ఉపాధి హామీ దోచుకునే వారికి తావు ఉండకూడదు.” చర్యలు కోరుతున్న ప్రజలు
ఈ అవినీతి మాఫియాను తక్షణం %ూజదీ%, విజిలెన్స్, %జదీ×% విచారణకు అప్పగించాలంటూ డిమాండ్.
బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఉద్యోగాలకు సస్పెన్షన్ విధించాలని కోరుతున్నారు.
నిజాయితీగా పనిచేసే కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని కూలీలు పట్టుబడుతున్నారు.
సంక్షిప్తంగా కూలీల చెమట వృథా అవుతుంటే, అధికారులు మాత్రం నకిలీ పత్రాలతో కోట్ల రూపాయలు మింగేశారు. ఇప్పుడు ప్రజల కోపం ఉప్పొంగుతోంది. “నకిలీ నివేదికలతో దోపిడీకి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి” అనే డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది.

# చాకలి ఐలమ్మ ఆశయాలతో జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే




కొమరం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి

వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలతో జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం, సామాజిక చైతన్యం కోసం, బహుజనుల హక్కుల కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని జిల్లా అభివృద్ధికి అందరం కలిసి కృషి చేద్దామని తెలిపారు. రజక సామాజిక వర్గం లోని పిల్లలను ఉన్నతంగా ముందుకు తీసుకువెళ్లే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, ఉన్నత చదువుల కోసం ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలలో నిలవాలని, సమాజానికి తమ వంతు సేవలు అందించాలని ఆకాంక్షించారు

కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, జిల్లా రజక సంఘం అధ్యక్షులు కడతల మల్లయ్య, ప్రతినిధులు రవీందర్, భూమయ్య, సతీష్, మధుకర్, శంకర్, మారుతి, సరస్వతి, వెనుకబడిన తరగతుల కుల సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# బొగ్గు గని కార్మికులకు బొనంజా ..



## రికార్డు స్థాయిలోబొగ్గుగని కార్మికులకు పిఎల్ఆర్ 1లక్ష 3వేలకు కుదిరిన ఏకాభిప్రాయ ఒప్పందం


## కోల్కతాలో దాదాపు 8 గంటలపాటు కోల్ ఇండియా స్టాండరైజేషన్ కమిటీ సమావేశం.. ఉత్కంఠను రేకెత్తించిన చర్చలు

మంచిర్యాల ,26,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )




బొగ్గు గని కార్మికులకు దసరా పండుగ సందర్భంగా ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో పర్ఫార్మెన్స్ లింక్ రివార్డ్ ( పిఎల్ఆర్ ) బోనస్ దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గని కార్మికులకు ఈ దఫా లభించనుంది. గురువారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు కోలిండియా యజమాన్యం, జాతీయ సంఘాల మధ్య ఉత్కంఠ వాతావరణంలో కలకత్త భవన్ లో దాదాపు 8 గంటలపాటు జరిగిన కోల్ ఇండియా స్టాండైజేషన్ కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చి ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు.. సమావేశం ప్రారంభమైన తొలి గంట నుంచి కోల్ యజమాన్యం, జాతీయ సంఘాల మధ్య ఎంత మేరకు పెంచాలని అంశంపై వాడి, వేడిగా చర్చలు కొనసాగాయి. బొగ్గు యాజమాన్యాలు 93 వేల నుంచి ప్రారంభించి 98 వేల వరకు ఇవ్వడానికి అంగీకరించారు. ఇక సంఘాలు 1, లక్ష 15 వేల నుంచి డిమాండ్ చేస్తూ చర్చల్లో పాల్గొన్నారు. ఒక దశలో ఏకాభిప్రాయం కుదరక పోవడం తో వాకౌట్ కూడా చేశారు. ఘాటుగా జరిగిన చర్చ అనంతరం రెండు మార్గాలు ఒక ఒప్పందానికి వచ్చి 1 లక్ష 3 వేలకు ఏకగ్రీవంగా అంగీకరిస్తూ ఒప్పందాలపై సంతకాలు చేశారు. గత ఏడాది 93,750 పి ఎల్ ఆర్ బోనస్ చెల్లించగా, ఈ సంవత్సరం అదనంగా 9 వేల 250 లను అధికంగా సాధించడం జరిగింది. జాతీయ కార్మిక సంఘాలు ఐక్యంగా యజమాన్యాలపై ఒత్తిడి చేసి ఈ ఘనమైన ఒప్పందాన్ని సాధించారని చెప్పవచ్చు. ఈ బోనస్ ను దుర్గా పూజ అనగా దసరా సందర్భంగా కోల్ ఇండియాలోని కార్మికులకు చెల్లించడం ఆనవాయితీ. ఇక సింగరేణి సంస్థలో మాత్రం ఈ బోనస్ ను దీపాలు బోనస్ గా భావిస్తారు, కాబట్టి దీపావళి పండుగకు వారం రోజుల ముందు కార్మికులకు వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. కోల్ ఇండియా, అలాగే దాని అనుబంధ సంస్థల్లోని దాదాపు 2. 23 లక్షల పైగా ఉన్న బొగ్గు అని కార్మికులకు దాదాపు 2 వేల కోట్ల రూపాయల బోనస్ గా చెల్లించబడతాయి. 72,000 మంది బొగ్గు కార్మికులు ఝూర?ండ్ సంస్థలో ఉన్నారు. అత్యధికంగా బోనస్ మొత్తం దాదాపు 741 కోట్లు ఇక్కడి బొగ్గు కార్మికులకు ఇవ్వబడుతుంది. ఇక బిసిసిఎల్ లోని కార్మికులకు దాదాపు 280 కోట్లు, సిసిఎల్ లోని కార్మికులకు 300 కోట్లను చెల్లించనున్నట్లు అధికారులు వివరాలు తెలిపారు. ప్రస్తుతం బొగ్గు కంపెనీలలో 2 లక్షల 2 వేల మంది కార్మికులు ఉన్నారు. అయితే ఈ సంవత్సరం ఏప్రిల్ తర్వాత పదవి విరమణ చేసిన కార్మికులు కూడా ఈ పిఎల్ఆర్ బోనస్ కు అర్హులు. అందువల్ల బోనస్ పొందుతున్న బొగ్గు కార్మికుల సంఖ్య 2.23 లక్షల మంది అన్న మాట. కోల్ ఇండియాతో పాటు సింగరేణి సంస్థలోని కార్మికులను కూడా ఈ పిఎల్ఆర్ ప్రయోజనంను పొందుతారు. ఈ సమావేశానికి ఎంసిఎల్ సి ఎం డి ఉదయ్ ఏ కాలే అధ్యక్షత వహించారు. సిఐఎల్ డైరెక్టర్ హెచ్ ఆర్ వినయ్ రంజన్, బీసీసీఎల్ డైరెక్టర్ హెచ్ ఆర్ మురళీకృష్ణ రామయ్య, అన్ని అనుబంధ కంపెనీల డైరెక్టర్ ,హెచ్ఆర్, కొంతమంది సిఎండీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇక జాతీయ సంఘాల నుంచి ఏఐటీయూసీ కి చెందిన రామేంద్ర కుమార్, ఇండియన్ మైండ్ వర్కర్స్ ఫెడరేషన్ నుంచి జయ మంగళ సింగ్ అలియాస్ అనుష్ సింగ్, ఎస్ క్యూ జామ, బి జనక ప్రసాద్, ( ఐఎన్టియుసి), సుధీర్ ఝూరడే, సుజిత్ సింగ్, టీఎస్ పవన్ కుమార్ ( బిఎంఎస్ ), శివకాంత్ పాండే శివకుమార్ యాదవ్ రియాజ్ అహ్మద్( హెచ్ఎంఎస్ ), హరిద్వార్ సింగ్, వి సీతారామయ్య ( ఏఐటీయూసీ ), డిడి రామానందన్, ఆర్పీ సింగ్, మంద నరసింహారావు ( సిఐటియు ) సంఘాల నుంచి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ ఇచ్చే అంశాన్ని కూడా జాతీయ సంఘాల నాయకులు లేవనెత్తారు. అయితే అది లాంచర్రాయంగానే మిగిలిపోయినట్టు తెలిసింది. డిపార్ట్మెంటల్ ఉద్యోగుల మాదిరిగా వారు బోనసులకు అర్హులు కాదని యజమాన్యాలు పేర్కొన్నాయి. కాంట్రాక్టు కార్మిక చట్టం ప్రకారము దీపావళి నాటికి కాంట్రాక్టు కార్మికులకు 8.33 శాతం చెల్లింపు అందుతుందని వారికి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అయితే కాంట్రాక్టు కార్మికుల చెల్లింపులకు సంబంధించి స్థానిక స్థాయిలో అనేక సందేహాలను వెలిబుచ్చారు.

# ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీకి 15 కోట్ల మంజూరి





**ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణుల పాలాభిషేకం**

ఖానాపూర్ సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి )

ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధికి పదిహేను కోట్ల రూపాయల మంజూరి చేయించడం పట్ల స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తో పాటు సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుల చిత్రపటాలకు పాలాభిషేకం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చేశారుశుక్రవారం స్థానిక తెలంగాణ తల్లి చౌక్ లో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు దోనికేని దయానంద్ నిమ్మల రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్ రాజుర సత్యం ల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసి పాలాభిషేకం తో పాటు స్వీట్లు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు అహర్నిశలు పాటుపడి పట్టణ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చేసిన కృషిని పలువురు కొనియాడారు 15 కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం మంజూరి వల్ల ప్రతి వార్డు కు సుమారు 70 నుంచి 80 లక్షల నిధులతో అభివృద్ధి జరిగేవిధంగా నిధులు తీసువచ్చారని అన్నారు సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీకి రుణ పడి ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ అబ్దుల్ మజిద్,ఆత్మ చైర్మన్ తోట సత్యం, పార్టీ జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా,పట్టణ మాజీ వైస్ చైర్మన్ కావాలి సంతోష్,మున్సిపల్ కౌన్సిలర్ లు కిశోర్ నాయక్,
కుర్మా శ్రీను,జన్నారపు శంకర్,
పరిమి సురేష్,అమనుల్లా ఖాన్,నాయకులు కడర్ల గంగ నర్సయ్య,జహీర్ అహ్మద్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా,మడిగేలా గంగాధర్,
జంగిలి శంకర్,మదిరే సత్యనారాయణ,కంటం రవి,శేషాద్రి,రాజేందర్ లక్ష్మి నారాయణ నర్సయ్య హరి మైస శ్రీను నయీమ్ జూని
ఖుర్షీద్ జియా రాము
తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో ఘణంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు





**పెత్తందారి విధానాలను వ్యతి రేకించి ఆత్మగౌరవ పోరాట రణ నినా దాన్ని వినిపించిన వీరవనిత**
**పోరట స్పూర్తినింపిన శివంగి**
**చాకలి ఐలమ్మ 130 వ జయం తి శుభాకాంక్షలు**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

తెలంగాణ లో పౌరుషాన్ని, త్యాగాన్ని, పోరాటాన్ని, నింపి న వీర వనిత చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం 11:00 గం?లకు జిల్లా పోలీసు ము ఖ్య కార్యాలయంలో జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ చాకలి ఐలమ్మ 130వ జయం తి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ముందుగా చాకలి ఐలమ్మ చి త్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ, అనంతరం మాట్లాడుతూ తె లంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసా హసాలు, ప్రజాస్వామిక పోరా టాలకు స్ఫూర్తిగా నిలిచాయ ని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కో సం సాగిన తెలంగాణ సాయు ధ పోరాటంలో ఐలమ్మ ప్రద ర్శించిన తెగువ, పౌరుషం తె లంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌర వాన్ని చాటి చెప్పాయని పేర్కొ న్నారు.ఈ సందర్భంగా వీరనా రి చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని పోలీసు అధి కారులు ఐలమ్మ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడి బలహీన వర్గాల ప్రజలకు ధైర్యాన్ని నిం పిన వీరనారి అని గుర్తు చేశా రు. సమాజంలో మహిళల ధై ర్యసహసాలకు చాకలి ఐలమ్మ ఒక ప్రతీక అని వివరించారు. ఈ జయంతి కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రా వు, డీఎస్పీ పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్, కమతం ఇం ద్రవర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, కా ర్యాలయం ఏవో భక్త ప్రహ్లాద్, సూపర్డెంట్లు సులోచన, సంజీవ్ కుమార్, సీసీ కొండ రాజు, సి బ్బంది తదితరులు పాల్గొ న్నా రు.

## తెలంగాణ తల్లిగా చాకలి ఐల మ్మను ప్రకటించాలి

**చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా 2001లోనే వర్ణిస్తూ చ రిత్ర బుక్ రూపంలో రాసిన ప ద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)



నిజాం సర్కార్ నుండి తెలంగా ణ విముక్తి కోసం ఎదురొడ్డి పోరాడిన చాకలి ఐలమ్మను తక్షణమే ప్రభుత్వం తెలంగాణ తల్లిగా ప్రకటించాలని ఎమ్మా ర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అరెల్లి మల్లేష్ మాదిగ డిమాండ్ చేశా రు.ఈ సందర్భంగా జిల్లా కేం ద్రంలో రిమ్స్ ఎదుట ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళు లర్పిస్తూ ఆయన మాట్లాడారు.
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, భూమి కోసం, భుక్తి కోసం విముక్తి కో సం నిజాం రజాకార్లను, విష్ణు నూరు దొరలకు ఎదురోడి గడ గడలాడించి పోరాడి వీర మర ణం పొందిన వీరనారి చాకలి ఐలమ్మ,కు ఇంత గొప్ప మహ నీయురాలు చరిత్రను బయట తెలవకుండా గత ప్రభుత్వం అ ణిచివేసి అవమానించిందని, ఈ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కూడా పదే పదే వేదికల మీద చాకలి ఐలమ్మ స్ఫూర్తి, త్యాగం పోరాట పటిమతోనే తెలంగాణ వచ్చిందని ఎన్నో సందర్భాలలో ప్రకటించారని, అవి ప్రకటనకే పరిమితం కా కుండా నిజమైన వారి పట్లచిత్త శుద్ధి ఉంటె చాకలి ఐలమ్మ విగ్ర హాన్ని ట్యాంక్ బాండ్ పై ప్రతి ష్టించాలని అన్నారు. అలాగే తెలంగాణ తల్లిగా చాకలి ఐల మ్మను వెంటనే ప్రకటించాలని, అప్పుడే తెలంగాణకు సమస్త రజాక సమాజానికి గౌరవం, గు ర్తింపుచిక్కినట్టేనని అన్నారు. ఐలమ్మ ఆశయాల సాదన కో సం సమ సమాజ నిర్మాణం కో సం ఎమ్మార్పీఎస్ బాధ్యతా యుతమైన పాత్రను వహిస్తుం దని అన్నారు .ఈ జయంతి ఉత్సవాలలో ఎమ్మార్పీఎస్ సీ నియర్ నాయకులు సందూరి వినయ్ సాగర్ , ఇండ్ల ఎల్లన్న, తాళ్లపల్లి పోచన్న, విలాస్ తది తరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే,**



సారంగాపూర్, సెప్టెంబర్ 26, (ప్రజాజోతి)

తెలంగాణ వీరనారి గా పేరొందిన చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నివాళులర్పించారు.సారంగాపూర్ మండలం ఆలూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన తొలి భూ పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరనారి అని కొనియాడారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా ఆమె చేసిన తిరుగుబాటు స్ఫూర్తిదాయకమైన చరిత్రను అందించిందని అన్నారు. తెలంగాణ ఉద్యమాల్లో ఐలమ్మ పాత్ర ఎంతో ఉందన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని, ఆశయాలను ముందుకుతీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కాల్వ నరేష్, రాం శంకర్ రెడ్డి, బడి పోతన్న, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం నాయకులు మునిమన్కలా లక్ష్మణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రజాకర్లపై రజక నారి రాజీలేని పోరాటం

**భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ**
**బోథ్ ధోభీ ఘాట్ నిర్మాణానికి రూ. 20 లక్షల మంజూరు**
**బోథ్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



బోథ్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)

వీరనారి చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా బోథ్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి చాకలి ఐలమ్మ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బోథ్ మండల కేంద్రంలో గతంలో తాను మాట ఇచ్చిన ప్రకారంగా ధోభీ ఘాట్ నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేశామని వెంటనే పనులు కూడా మొదలు పెట్టుకోవచ్చని అన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ గారని అన్నారు. అందరం ఏకమై చాకలి ఐలమ్మ ఆశయాలను సాదిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ స్వామి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్, ఎలుక రాజు, సుభాష్, శ్రీధర్ రెడ్డి, రమణ గౌడ్, ప్రశాంత్, ప్రవీణ్, బాపురెడ్డి, రూప్చంద్, రఫీ, శమిందర్ తదితరులు ఉన్నారు

## అంగన్వాడి కేంద్రంలో బతుకమ్మ సంబరాలు



బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 26 సెప్టెంబర్

బజార్హత్నూర్ మండల కేంద్రంలోని గిర్నూర్ గ్రామంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ప్రమీల ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం. పోషణ్ మాసం కార్యక్రమంలో భాగంగా పోషకాల గురించి శరీరానికి కావలసిన ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు పోషక విలువలు ఆహారం వల్ల కలిగే ప్రయోజనాల పట్ల తల్లులకు కిశోర బాలికలకు గర్భిణీలు.బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో. ఐ సి డి ఎస్ సిడిపిఓ. అవినాష్ జూనియర్ అసిస్టెంట్ శివాజీ బిసి రెండు సెక్టార్ల అంగన్వాడి టీచర్లు ఆయలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నియోజక వర్గంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పర్యటన

ఖానాపూర్ సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి )



ఖానాపూర్ నియోజకవర్గం లోని పలు మండల పట్టణ కేంద్రాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసి శుక్రవారం రాత్రి తిరిగి కానాపూర్ లోనే స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జ పటేల్ రాత్రి బస చేస్తారని పిఆర్ఓ ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం 10 గంటలకు ఖానాపూర్ మండల కేంద్రంలో నూతన మైత్రి ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభిస్తారని అనంతరం ఉదయం 11 గంటలకు జన్నారం మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)తొపాటు ఉదయం 11:45 ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభిస్తారు.అలాగే మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు ఉట్నూర్ మండల కేంద్రంలోని రామాలయంలో సీతారామ కళ్యాణ మండపా నిర్మాణానికి భూమి పూజ మధ్యాహ్నం 1గంటకు ఉట్నూర్ మండలంలోని ఏం ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ మధ్యాహ్నం 1 గంట 30 నిమిషాలకు ఉట్నూరు మండల కేంద్రంలోని సర్వజనిక్ హనుమాన్ మందిరం లో కాలక్షేప మండపం నిర్మాణానికిభూమి పూజ అనంతరం ఉట్నూరు మండలంలో ఇటీవల మృతి చెందిన వివిధ కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని అన్నారు తదుపరి సాయంత్రం తిరిగి ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో చర్చించి రాత్రి బస చేస్తారని పిఆర్ఓ సునీల్ ప్రకటనలో తెలిపారు

## పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన గజానంద్ నాయక్

నార్నూర్ (ప్రజా జ్యోతి)



మండలంలోని భీంపూర్ గ్రామానికి చెందిన స్వర్గీయ ఉపాధ్యాయుడురాథోడ్ రామారావ్ చరపెద్దకర్మ కార్యక్రమానికి సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో లిజడ్పి మాజీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, మాజీ సర్పంచ్ మధుకర్ రాథోడ్, సురేష్ ఆడే, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ సర్పంచులు విష్ణు రాథోడ్, రాజు నాయక్, చైర్మన్ దిగంబర్ ఆడే రేణుక బాయి దిలీప్, జగన్, నేతావత్ రాందాస్, శివాజీ పటేల్, బాలాజీ జాదవ్, దేవ్ బాణోత్ రామారావ్, కైలాష్, సుభాష్, నాయక్, డావు, కారోబారి మరియు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

## 2025-2027 సం నూతన మ ద్యం పాలసీ నోటిఫికేషన్ జారీ

**ఆదిలాబాద్ జిల్లా ప్రహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి హిమశ్రీ**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

2025–2027 సంవత్సర ము నకు సంబంధించిన నూతన మద్యం పాలసి నోటిఫికేషన్ శుక్రవారం జారీ అయినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎ క్సైజ్ అధికారిణి వై. హిమశ్రీ ఒక ప్రకటన లో తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలోని మొత్తం (40) మద్యం దుకాణాలకు సం బంధించిన దరఖాస్తులను జి ల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యలయము ఆదిలాబాద్ లో శుక్రవారం నుండి అక్టోబర్ 18 వరకు స్వీకరించ బడతాయి అని తెలపారు. దుకాణాలు కే టాయించుటకు సంబంధిం చి న లక్కీ డ్రా అక్టోబర్ 23 న ఆ దిలాబాద్ లో ఉంటుంది అని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా లోని (40) మద్యం దుకాణాల లో (05) దుకాణాలు రత్నా గా ర్డెన్ లో నిర్వహిస్తారని, ఎస్సీ లకు ( గెజిట్ నెంబర్ అదిలా బాద్ 001, అదిలాబాద్ 004, అదిలాబాద్ 018, అదిలాబాద్ 021, అదిలాబాద్ 028), (01) దుకాణాలు, గౌడ కులస్తులకు (గెజిటినెం. అదిలాబాద్ %హ%25) ఉట్నూర్ సర్కిల్ పరిధిలోని ఏ జెన్సి ప్రాంతంలోని (09) దుకా ణాలు ఎస్టి లకు కేటాయించిన ట్లు తెలిపారు. ధరఖాస్తు చేసు కొనే ఆశావాహులు 300,000/ రూపాయలు డిడి/ చాలన్ (03) పాస్ పోర్ట్ సైజ్ పోటీలు, జిరాక్స్ ప్రతులులైన ఆదార్ కా ర్ట్, పాన్ కార్ట్ కాథాలు సమ ర్పించి ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.డి.డి తీయవలసిన వివరాలు !– జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ అదిలా బాద్ పేరు మీద తీయవలెను అని వై. హిమశ్రీ జిల్లా (ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ణి తెలిపారు.

## గర్భిణులు సమయాను సారం గా పరీక్షలు నిర్వహించుకోవా లి

ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా




ఆదిలాబాద్ బ్యూరో,సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

గర్భిణులు సమయానుసారం గా పరీక్షలు నిర్వహించు కోవా లని, ప్రభుత్వ ఆసుపత్రుల లో ని ప్రసవం చేయించుకోవాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. శుక్ర వారం ఉట్నూర్ పరిధిలోని ఇం ద్రవెల్లి మండలం మార్కాగూడ గ్రామంలో గర్భిణులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి తీసు కోవలసిన జాగ్రత్తలపై అవగా హన కల్పించారు. ఈ సంద ర్భంగా ప్రాజెక్టు అధికారి మా ట్లాడుతూ గర్భిణులు సమ యానుసారంగా అవసరమైన పరీక్షలు నిర్వహించుకొని మం దులు, పౌష్టిక ఆహారం సకాలం లో తీసుకోవాలని తెలిపారు. ప్రతి నెల పరీక్ష చేయించు కో వాలని, సమయానికి ఐరన్ మాత్రలు, ఐరన్ శుక్రోచ్ ఇంజ క్షన్లు తీసుకోవాలని, రక్తహీనత సమస్య ఉన్నవారు ప్రతి నెల రక్త పరీక్ష చేయించుకుని హి మోగ్లోబిన్ స్థాయిని పరిశీలిం చుకోవాలని, రాగి జావా,లడ్డు, ఆకుకూరలు, పాలు, గ్రుడ్లు, ఇ తర పోషకాలు లభించే ఆహా రం తీసుకోవాలని తెలిపారు. గిరిజనులు కిశోర బాలికలకు పౌష్టికరమైన ఆహారం అందిం చాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు విద్యా ధికారి డా. మనోహర్, ఉప వై ద్యాధికారి డా. సాధన, వైద్యు లు డా. వసంతరావు, డా. పూ జిత, హెచ్. ఈ. ఓ. నాందేవ్, హెల్త్ సూపర్ వైజర్ పవర్ సు రేష్, సిరీస్ కుమార్, స్టాఫ్ న ర్సులు, టెక్నీషియన్, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓట్ చోరీ, గద్దె చోడ్ ని ప్రజల్లో కి భలంగా తీసుకెళ్లాలి

**కాంగ్రెస్ శ్రేణులతో కంది శ్రీని వాసరెడ్డి జూమ్ మీటింగ్**





ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

దేశ వ్యాప్తంగా సంచలనం సృ ష్టించిన ఓట్ చోర్ గద్దే చోడ్ ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల న్న ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల తో ఆదిలాబాద్ అసెంబ్లీ ని యోజకవర్గంలో ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యా లయం నుండి నియోజక వర్గం లోని పార్టీ నాయకులు కార్యక ర్తలతో ఇదే అంశంపై జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఓట్ల చోరీ కేవలం బీహార్ లో మాత్ర మే కాకుండా ఉత్తర ప్రదేశ్, హ ర్యానా, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలలో కూడా జరిగిందని పార్లమెంట్ ప్రతిపక్షనేత రా హుల్ గాంధీ అన్న మాటలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి బీజేపీ విధానాలను ఎండగట్టా లని కంది శ్రీనివాస రెడ్డి శ్రేణుల కు సూచించారు. తమకు అను కూలంగా లేని ఓట్లను తొలగిం చి బీజేపీ గద్దెనెక్కాలని ఈ కు ట్రకు పాల్పడిందన్న విషయా న్ని ప్రచారం చేయాలన్నారు. నియోజక వర్గంలో ప్రస్తుత నూ తన ఓటర్ లిస్ట్ లో ఏవైనా దొం గ ఓట్లు నమోదైతే పార్టీ పెద్దల దృష్టికి తీసుకురావాలని, రాను న్న స్థానిక ఎన్నికలలో అనుస రించాల్సిన విధివధానాలపై శ్రే ణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జైనథ్ మా ర్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రె డ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, కాంగ్రెస్ సీనియ ర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,తాజా మాజీ కౌన్సిలర్స్ బండారి సతీష్, జాఫర్ అహ్మ ద్, దర్శనాల లక్ష్మణ్, నాయకు లు లోక ప్రవీణ్ రెడ్డి, అల్చెట్టి నాగన్న, బూర్ల శంకరయ్య, ఓర గంటి అఖిల్,అశోక్,దేరా కృష్ణ రెడ్డి, ఎం.ఏ కయ్యుమ్, చంద్ర శావ్ పటేల్, ఎల్మ రామ్ రెడ్డి, తుమ్మల చందు,రఫీక్, రాజా రెడ్డి, నాగన్న నియోజకవర్గం లోని కాంగ్రెస్ నాయకులు,కా ర్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

## రైతుపై అడవి పంది దాడి

బోథ్: సెప్టెంబర్ 26. (ప్రజా జ్యోతి)



బోథ్ మండలంలోని కౌట బి గ్రామానికి చెందిన పాండు అనే రైతు అడవి పంది దాడిలో తీవ్ర గాయాలపాలయ్యారు. కుటుంబ సభ్యుల, సమీప రైతులు తెలిపిన వివరాల ప్రకారం పాండు శు క్రవారం మధ్యాహ్న సమయంలో పోలం పనులు చేస్తున్న సమయంలో ఆకస్మికంగా అడవి పంది దాడి చేయడంతో తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో రైతు పక్కటెముకలు, కాళ్లకు, చేతులకు గాయాలైనట్లుగా తెలిపారు. పందుల దాడితో ఒక్కసారిగా కేకలు వేయడంతో సమీప రైతులు గమనించి వెంటనే హుటా హుటిన గాయాలపాలైన ఆయనను బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి ఆటో లో తరలించారు. మెరుగైన వైద్యం కోసం వైద్యులు ఆదిలాబాద్ రిమ్స్ కు రిఫర్ చేశారు.ప్రస్తుతం ఆయన రిమ్స్ లో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కా ర్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

తెలంగాణ వీరనారి చాకలి ఐ లమ్మ గొప్ప పోరాట యోధు రాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పా ర్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీని వాస రెడ్డి అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం ప్రజా సే వాభవన్ భవన్ లో ఐలమ్మ జ యంతి వేడుకలను ఘనంగాని ర్వహించారు. అణగారిన, అట్ట డుగు వర్గాల కోసం పేద,బడు గు బలహీనుల కోసం గళమె త్తడమే కాకుండా వారికోసం పోరాటం చేసిన వీరనారి చాక లి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె ఆకాంక్షలకనుగుణంగా ఆమె ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెం ట్ భూపెల్లి శ్రీధర్, కాంగ్రెస్ సీని యర్ నాయకులు గిమ్మ సంతో ష్ రావు,తాజా మాజీ కౌన్సిలర్ బండారి సతీష్,నాయకులు లో క ప్రవీణ్ రెడ్డి, అల్చెట్టి నాగన్న, బూర్ల శంకరయ్య, ఓరగంటి అ ఖిల్, అశోక్, దేరా కృష్ణ రెడ్డి, ఎం.ఏ కయ్యుమ్, చంద్రశావ్ ప టేల్, ఎల్మ రామ్ రెడ్డి, తమ్మల చందు, రఫీక్, రాజా రెడ్డి, నాగ న్న తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ ఆర్టీసీ ప్రహరికి ఇన్ గేట్ కల్పించాలి

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను కలిసిన బస్టాండ్ ప్రాంత వ్యాపారస్తులు**



ఖానాపూర్ ఖానాపూర్ సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి )

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం నడి బొడ్డున కల ఆర్టీసీ బస్టాండ్ చుట్టూ ఇటీవల ఆర్టీసీ అధికారులు కాంపౌండ్ వాల్ నిర్మించడం హర్షనీయం అయితే కేవలం ఒకటే గేటు పెట్టి దానిలో నుంచే బస్సుల ఇన్ ఔటు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో ప్రమాదాలకు చోటు చేసుకుంటున్నాయని అలాగే బస్టాండ్ చుట్టూ ఉన్న వ్యాపారాలు నష్టపోతున్నాయని వ్యాపారులు శుక్రవారం రాత్రి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జ పటేల్ ను కలిసి ఆందోళన వ్యక్తం చేశారు గతంలో లాగా బస్టాండ్ వెనుక భాగాన ఇన్ గేట్ సౌకర్యం కల్పించాలని స్థానిక వ్యాపారస్తులు, ప్రజలు కోరుతున్నారు ఈ మేరకు ఎమ్మెల్యే స్పందిస్తూ తాను ఇదివరకే ఆర్టీసీ అధికారులతో మాట్లాడానని, కచ్చితంగా ఇన్ గేట్ సౌకర్యం కల్పిస్తామని, తాను స్వయంగా ఆ ప్రాంతానికి వచ్చి పరిశీలిస్తామని, వ్యాపారులు ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారస్తులు మొగిలి సుభాష్ , ఇస్థారి కట్ట రాజన్న సుమన్ ,రాకేష్ ,షికారి రవి ,లక్ష్మణ్, చిట్టి, ఏసుదాస్ రెడ్డి మల్ల, సన్నిత్, భీమ్రావు ,గంగాధర్, కట్ట రాజన్న, పలువురు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లితండ్రులు సమావేశం

సారంగాపూర్, సెప్టెంబర్ 26, (ప్రజాజోతి)




మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయులు సమావేశం జరిగింది. డైరెక్టర్ ఆఫ్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆదేశాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లితండ్రులతో ప్రిన్సిపాల్ శంకర్ మాట్లాడుతూ మీ పిల్లలని క్రమం తప్పకుండ కళాశాలకు పంపాలని, విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించరు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన పడాల సర్ధక్ కు ప్రైవేట్ పాఠశాల సంఘ సన్మానం



ఖానాపూర్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)

ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ వేదిక చెందిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ యాజమాన్యం పడాల ప్రభాకర్ దీప్తి దంపతుల కుమారుడు సార్థక్ ఇటీవల జరిగిననీట్ పరీక్ష లో ప్రతిభ కనబరిచి కరీంనగర్ లొని చెలిమెడ వైద్య కళాశాల లో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో చిరు సత్కారం చేశారు. ఇందులో తస్మా అధ్యక్షులు పుప్పాల మల్లేష్ రాష్ట్ర ప్రైవేట్ యజమాన్యాల ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండపాటి స్వామి మధురై శ్రీనివాస్ బాక నాగ మొగిలి పెరక గంగాధర్ ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు సర్ధక్ ఎం బి బి ఎస్ సిటు సాధించడం పట్ల పట్టణవాసులు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు

## కౌటబిలో ఘనంగా సహస్రనామార్చన



బోథ్: సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కౌఠ –బి గ్రామంలో భవాని యూత్ మండపం వద్ద శుక్రవారం ప్రముఖ వేద పండితులు చిత్రకూట్ శ్రీ ద్వీవేది శివమ్, వీర శైవ వెండి సోమేశ్వర్ ల ఆధ్వర్యంలో కుంకుమార్చన అత్యంత ఘనంగా జరిగింది. వేయి సహస్రనామాలతో పాటు అష్టదశ పీఠ స్తోత్రాలు,ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రలు, అష్టకాలతో దాదాపు 3 గంటల పాటు అత్యంత ఘనంగా కాళీక దేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దుర్గాదేవికి కుంకుమ పూజ చేయడంతో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## ఘనంగా కుంకుమార్చన



ఖానాపూర్ (ప్రజా జ్యోతి) రూరల్ సెప్టెంబర్ 26

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని గోసంపల్లె గ్రామంలో గ్రామ వీడీసీ ఆధ్వర్యం లో దేవీ నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం హనుమాన్ ఆలయంలో కొలువుదీరిన దుర్గామాత వద్ద ఘనంగా కుంకుమ అర్చన పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ వి డి సి సభ్యులు, బాణావత్ కుమార్ , బోడికే సంతోష్ , మడిపల్లి,నవీన్.రాజేశ్వర్ .చరణ్ .మహేష్ .సురేందర్ శ్రీనివాస్ . ఎంపీటీసీ రాజు..షివ తదితరులు పాల్గొన్నారు..

## బెల్టు షాపుల్లో మద్యం ధ్వంసం

**దుకాణాలపై దాడులు చేసిన గ్రామస్తులు**

**దేగమా గ్రామస్తులు నిరసన**





బజార్హత్నూర్ ప్రజా జ్యోతి 26 సెప్టెంబర్

బజార్హత్నూర్ మండలంలోని దేగామ గ్రామంలోని మద్యం నిషేధం తీర్మానాన్ని ధిక్కరిస్తూ అక్రమంగా విక్రయిస్తున్న మధ్యాన్ని గ్రామస్తులు శు క్రవారం పట్టుకొని ధ్వంసం చేశారు. బజార్హత్నూర్ మండలంలోని దేగమ గ్రామంలో బెల్టు షాపుల్లో అక్రమా మద్యం నిషేధించారు. ఈ మేరకు ఎక్సజ్. పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ అక్రమంగా మద్యం అమ్మకాలు కొనసాగుతుండడంతో అగ్రహించిన గ్రామస్తులు దుకాణాలపై దాడులు చేసి నిల్వ ఉన్న మద్యం బాటిళ్లను ధ్వంసం చేశారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చాకలి ఐలమ్మ కు కలెక్టర్ ఘనంగా నివాళులు



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృది శాఖా ఆద్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జ యంతిని ఘణంగా నిర్వహిం చారు. ఈ జయంతి ని పుర స్కరించుకుని శుక్రవారం రిమ్స్ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన చాకలి ఐల మ్మ విగ్రహానికి జి ల్లా కలెక్టర్ రాజర్షి షా పూల మాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్ర మంలో వెనుక బడీన తరగ తుల సంక్షేమ శాఖ అధికారి రాజలింగు, డిసిసిబి చైర్మన్ అడ్డి బో జారెడ్డి, మాజీ మంత్రి జోగు రామన్న, పలువురు బిసి సంఘాల నాయకులు పాల్గొ న్నారు.

## బ్రెస్ట్ ఫీడింగ్ కియోస్క్‌ను ప్రారంభించిన జిల్లా కలేక్టర్



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

మహిళ, శిశు, వికలాంగులు %వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆద్వర్యంలో పోషణ మాహ్" కార్యక్రమాలలో భాగంగా జిల్లా కేంద్రం లోని రైల్వే స్టేషన్ లో శు క్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా బ్రెస్ట్ ఫీడింగ్ కియోస్క్ ను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో పాటు ఈ ప్రారం భోత్సవ కార్యక్రమంలో అరో మా సింగ్ టాకోర్, ఆర్ పి ఎఫ్ ఐజీ /పిసిఎస్ సి/ఎస్ సి ఆర్, అమిత్ ప్రకాశ్ మిశ్రా ( సీనియ ర్ డి ఎస్ సి, నాందేడ్), జిల్లా సంక్షేమ అధికారి కె. మిల్కా, అష్ఫాక్ అబ్దుల్ (డిసి, పోషణ అభియాన్) తదితరులు పాల్గొ న్నారు.

## అనాధ పిల్లల సమస్యల పరి ష్కారానికి చర్యలు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా.. మొదటి సారిగా అనాధ పిల్ల లతో కలెక్టర్ సమావేశం**

**ఆయుష్మాన్ కార్డుల పంపిణీ.. పిల్లలతో సహపంక్తి భోజనం**

ప్రతి మూడు నెలలకు సమా వేశం





ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

అనాధ పిల్లల సమస్యల పరి ష్కారానికి ధనవంతు కృషి చే స్తానని సత్వరమే చర్యలు ప్రా రంభిస్తానని అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశా రు. కలెక్టరేట్ సమావేశ మంది రం లో శు క్రవారం అనాధ పిల్ల లు, కోవిడ్ పిఎం కేర్ ఫర్ చి ల్డ్రన్ లతో కలెక్టర్ రాజర్షి షా సమావేశమయ్యారు. విద్యా, ఆరోగ్యం, వారి సమస్యలు త దితర అంశాలపై పిల్లలతో చ ర్చించారు. అనంతరం ఆయు ష్మాన్ భారత్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేశారు. అ నంతరం పిల్లలతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. జిల్లాలో ని 202 మంది పిల్లలకు ఆరో గ్యశ్రీ, 8 మందికి ఆయుష్మాన్ భారత్ కార్డులు అందించామని తెలిపారు. వసతి లేని అనాధ పిల్లల సంరక్షకులకు ఇందిర మ్మ ఇళ్లు మంజూరు చేస్తామ ని, వారి సమస్యల పరిష్కారా నికి అన్ని విధాలుగా సహాయం అందిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రతి మూడు నెలల కోసారి పిల్లలతో సమావేశమ వుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హా జరైన ప్రతీ ఒక్కరితో మాట్లా డించి వారి సమస్యలను తెలు సుకొని పరిష్కరిస్తానని తెలిపా రు .ఈ సందర్భంగా ఆర్ బీ ఎస్కే కాంపు ద్వారా పిల్లల రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ స లోని, డీడబ్ల్యూఓ మిల్కా, డి సిపీఓ రాజేంద్ర ప్రసాద్, ఆరో గ్యశ్రీ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్య నా రాయణ తదితరులు పాల్గొ న్నారు.



## ఆదిలాబాద్ డిఆర్డిఓ రవీందర్ రాథోడ్ ను అభినందించిన డి ఆర్ డి ఏ డ్వామా అధికారు లు

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

జల సంజయ్ జన ఆదిలాబా ద్ జిల్లా మొదటి స్థానంలో ఎం పిక కావడంతో పాటు ప్రతిష్టా త్మక పురస్కారం లభించడం తో పిడి డిఆర్డిఓ చేసిన కృషిని పలువురు కొనియాడారు. శుక్రవారం ఉదయం ఆదిలాబా ద్ జిల్లా కేంద్రంలోని సెర్ప్ డి ఆర్డిఏ కార్యాలయంలోడ్వామా ఏపీడీలు కుటుంబరావు, కృష్ణా రావు, ఏవో సెర్ప్ డిఆర్డిఏ డిపి ఎం లు హేమలత, రమా కాం త, సుగంధ, శోభారాణి, జ్ఞా ను, సాయి ప్రసాద్, ఏపీఎంలు శ్రీనివాస్, స్వామి, సంతోష్, పద్మ, కవిత, శుద్ధోధన్, డి ఈ ఓ లు ప్రకాష్, వసీం, నారాయ ణస్వామి, జాబ్ సెక్షన్ సిబ్బంది జిల్లా సమాఖ్య అకౌంటెంట్ ప్ర వీణ్, సెర్ప్, డ్వామా అధికారు లందరు పూల బొకేని అందించి హృదయపూర్వక శుభాకాం క్షలు తెలిపారు.

## ఘణంగా మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ జయంతి



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

ఆర్థిక శాస్త్రంలో ప్రతిభ చూపి, దేశాన్ని అభివృద్ధి దిశగా నడి పించిన సాదాసీదా, నిజాయితీ కలిగిన నాయకుడు, మాజీ ప్ర ధాని డా. మన్మోహన్ సింగ్ జ యంతిని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివా సంలో ఘనంగా నిర్వహించా రు. మావల లోని ఆయన ని వాసంలో కాంగ్రెస్ శ్రేణులతో క లిసి మన్మోహన్ సింగ్ చిత్ర ప టానికి పూలమాలలు వేసి ని వాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుం టూ నినాదాలు చేశారు. అనం తరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడు తూ 1991లో ఆర్థిక సంక్షోభం సమయంలో తీసుకున్న ఆర్థిక సంస్కరణలు భారతదేశానికి కొత్త దారిని చూపాయని అ న్నారు. లిబరలైజేషన్ %-% ప్రైవ టైజేషన్ %-% గ్లోబలైజేషన్ విధా నాలతో భారత ఆర్థిక వ్యవ స్థను ప్రపంచానికి పరిచయం చేశారని గుర్తు చేశారు. ఈ కా ర్యక్రమంలో రాజ్ మహ్మద్, గంగా రెడ్డి, టేకం మొకాషి, వాదసం జగన్, కె.మేఘరాజ్ , ఆలిమ్, శేఖర్, అజీస్ ము ర్తుజా, బషీర్, అఫ్సర్ ఖాన్, ఫాహిమ్, దత్తు,గంగన్న,రహీం ఖాన్ , సమీ వుల్లాఖాన్, కుదు రుపాక సురేష్,గౌతం, అట్ల గో వర్ధన్ రెడ్డి, రెండ్ల రాజన్న, ప రంకుశం, వెంకటేష్,వాసి మో దిన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను కలిసిన కాంగ్రెస్ నేతలు



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

జిల్లా పోలీస్ సూపరింటెండెం ట్ అఖిల్ మహాజన్ ని జిల్లా కాంగ్రెస్ నేతలు మర్యాద పూ ర్వకంగా కలిశారు.మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మా జీ టిపీసిసి ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత, మాజీ మార్కె ట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, అంబకంటి అశోక్ కుమార్,తది తరులు కాంగ్రెస్ పార్టీ నాయకు లు ఎస్పీ ని కలిసి శాలువాతో ఘణంగా సన్మానించారు.

**సన్మానించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్**

ఇటీవలే సొంత గూటికి (కాంగ్రె స్ పార్టీ ) చేరుకున్న మాజీ డీసీ సీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ ని శుక్రవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య కలిసి శాలువాతో ఘణంగా సన్మానించి సత్క రించారు. ఆ యన తో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూడా పాల్గొన్నారు.

## జీవో వచ్చేసింది.. బీసీలకు 42% రిజర్వేషన్

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

స్థానిక సంస్థల ఎన్నికల నేప థ్యంలో బీసీలకు రిజర్వేషన్ల వి షయంలో ప్రభుత్వం కీలక నిర్ణ యం తీసుకుంది. తాజాగా వి డుదల చేసిన జీవో ప్రకారం స్థా నిక సంస్థలలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిం చాలని నిర్ణయించింది.ఈ నిర్ణయం తెలంగాణ రాజకీ యాల్లోనే కాకుండా గ్రామీణ, పట్టణ స్థాయిలో ప్రజా ప్రాతి నిధ్యం పెంచే దిశగా ఒక పెద్ద అడుగుగా భావిస్తున్నారు. ఇ ప్పటి వరకు బీసీలకు ఉన్న రి జర్వేషన్ శాతం కంటే గణనీ యంగా పెరిగిన ఈ కేటాయిం పు, సమాజంలో వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగేలా చేస్తుందనే అభిప్రాయం వ్యక్త మవుతోంది.గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు, జి ల్లా పరిషత్తులు, మున్సిపల్ కా ర్పొరేషన్లు, మున్సిపాలిటీలు వంటి స్థానిక సంస్థల్లో బీసీ అ భ్యర్థులకు పెద్ద ఎత్తున అవకా శాలు లభించేలా ఈ జీవో ప్ర భావం చూపనుంది.రాబోయే ఎన్నికల్లో ఈ నిర్ణయం బీసీ వ ర్గాల ఓటు బ్యాంకును ఆకర్షిం చే ప్రధాన ఆయుధంగా మారే అవకాశం ఉంది. బీసీ వర్గాల కు 42 శాతం రిజర్వేషన్ కల్పిం చడం ద్వారా వారి రాజకీయ ప్రాతినిధ్యం మరింత బలపడ నుంది. మరోవైపు, ఇతర వర్గా ల రిజర్వేషన్ శాతం పై ఈ ని ర్ణయం ఎలాంటి ప్రభావం చూ పుతుందనే అంశంపై కూడా చర్చ కొన సాగుతుంది.మొత్తం మీద, ఈ జీవో బీసీలకు ఒక పె ద్ద విజయంగా నిలుస్తూ, స్థాని క సంస్థల ఎన్నికల్లో కొత్త సమీ కరణాలకు దారితీయడం ఖా యం.

## స్థానిక సంస్థల ఎన్నికల కు సిద్ధమైన ప్రభుత్వం

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

స్థానిక సంస్థల ఎన్నికలకు తె లంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. నేడు ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేక సమావేశం జరుగుతుంది. సి ఎస్, డిజిపి, జిల్లా కలెక్టర్లు, ఎ స్పీలతో ఈసీ సమావేశం నిర్వ హించారు. నేడు సాయం త్రాని కి స్థానిక సంస్థల ఎన్నికల షె డ్యూల్ విడుదల అయ్యే అవకాశం ఉంది.

## చాకలి ఐలమ్మ సేవలు మరు వలేనివి

**కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**





ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

సాయుధ పోరాట కాలంలోనే తన హక్కుల సాధన కోసం చ ట్టం పరిధిలో కోర్టులో న్యాయం కోసం కొట్లాడిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివని తెలం గాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి బోరంచు శ్రీకాం త్ రెడ్డి అన్నారు. ఐలమ్మ జ యంతి సందర్భంగా ఆదిలా బాద్ రిమ్స్ ఆసుపత్రి ముందు గల ఐలమ్మ విగ్రహానికి పూల మా లలువేసి ఘణంగా నివా ళులు అర్పించారు. ఈ సంద ర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడు తూ గొప్ప ప్రజాస్వామిక వాది చిట్యాల ఐలమ్మ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఐలమ్మ ప్రజా స్వామిక పోరాట స్ఫూర్తి ఇమి డి ఉందన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విము క్తి కోసం, పోరాడిన ఐలమ్మను యావత్ తెలంగాణ సమాజం ఆదర్శంగా తీసుకుని ముందు కుసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలిమ్, అజీజ్, ముర్తుజా ,బషీర్, అఫ్సర్, అ ఫ్సర్ ఖాన్ ,ఫాహిమ్ ,దత్తు, గంగన్న ,రహీంఖాన్ ,సమీవుల్లాఖాన్ , కుదురుపాక సురే ష్ ,గౌతం ,అట్ల గోవర్ధన్ రెడ్డి, రెండ్ల రాజన్న, పరంకుశం వెం కటేష్, వసి మోదిన్, అలీమ్, సుంకరి నవీన్, దుర్వ నాని త దితరులు ఉన్నారు.

## గండి పడ్డ సదర్మాట్ ను సందర్శించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్


ఖానాపూర్ సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి)



ఇటీవల కురిసిన బారి వర్షాలతో పాటు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు 40 గేట్లు వదలడంతో ఖానాపూర్ మండల రైతాంగానికి జీవనాధారమైన సధర్మాట్ కెనాల్కు భారీగా నీరు చేరి గండి పడింది విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్ శుక్రవారం రాత్రి సదర్ మాట్ ఆనకట్టను చేరుకొని పరిశీలించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.ఎం ఎల్ ఏ వెంట సూర్జపూర్ తాజా మాజీ ఎంపిటిసి జంగిలి శంకర్ మండల పార్టీ అధ్యక్షులు దొనకేని దయానంద్ నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న శ్రీ అష్టభుజ వేణుగోపాలస్వామి నవరాత్రి ఉత్సవాలు

లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)



మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ అష్టభుజ వేణుగోపాలస్వామి నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఐదవ రోజున స్వామివారిని హంస వాహనంలో ఊరేగించారు. గ్రామస్తులు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాత్రి వేళలో స్వామివారిని ప్రత్యేక వాహనంలో కూర్చోబెట్టి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. స్వామివారు ఈ రూపాలలో దర్శనమిస్తాడు. గరుడ వాహనం. సూర్యప్రభ వాహనం, అశ్వ వాహనం, శేష వాహనం, గజ వాహనం, హంస వాహనం లలో స్వామివారిని ఊరేగిస్తారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ అష్టభుజ వేణుగోపాల స్వామిని దర్శించి పూజిస్తే కష్టాలు తొలగుతాయని భక్తుల నమ్మకం. కావున అధిక సంఖ్యలో భక్తులు ఈ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



బోథ్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)

బోథ్ మండలంలోని పాట్నాపూర్, కంటేగాం , నిగిని గ్రామాలలోని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను శుక్రవారం ఎంపీడీవో ఎల్ రమేష్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దశలవారీగా ప్రతి సోమవారం నిధులను విడుదల చేస్తున్నందున లబ్దిదారులు ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. తదుపరి దశ ఎంపికలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు , పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి అర్హులైన వారిని మాత్రమే ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మిథున్, రవీందర్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అడిలాబాద్ విజయ గాథ

**జల సంచయ్ జన భాగిదారి (జెఎస్ జె బి)లో దేశంలో 4వ స్థానం, రాష్ట్రంలో ప్రథమ స్థా నం**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలోని అదిలా బాద్ జిల్లా, జల సంచయ్ జన భాగిదారి (జెఎస్ జె బి ) కార్య క్రమంలో జాతీయ స్థాయిలో 4వ స్థానం, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించి, దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు పొందింది. నీటి సంరక్షణ కోసం చేపట్టిన విశేష కృషికి భారత ప్రభుత్వం రూ. 2 కోట్లు నగదు బహుమతి అందజేసింది. ఇది జిల్లా అభివృద్ధి చరిత్రలో గర్వ కారణమైన ఘట్టంగా నిలిచిం ది.

**భూమి స్థాయిలో కృషికి ఫలి తంగా గౌరవం**

ఈ గౌరవం ఒక్కసారిగా లభిం చలేదు. జిల్లా కలెక్టర్ నిరంతర కృషి, పట్టుదల, అంకితాభా వం, అధికారులు, ఉపాధి హా మీ సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇవ్వ డం వల్ల ఇది సాధ్యమైంది. మ హాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగం గా, జిల్లాలో మొత్తం 98,693 నీటి సంరక్షణ పనులు చేపట్ట బడ్డాయి. ప్రతి పనికి జియో- ట్యాగ్ ఫోటోలు, అప్‌లోడ్ చే యడం ద్వారా వాటిని జెఎస్ జె బి పోర్టల్పై నిఖార్సైన రీతి లో చూపించారు.

**నిర్వహించిన ముఖ్యమైన నిర్మాణాలు**

ఈ కార్యక్రమంలో నిర్వహించి న నిర్మాణాల్లో ప్రధానంగా కంటి న్యూయస్ కాంటూర్ ట్రెంచ్‌లు (సిసిటి)స్టాగర్డ్ కాంటూర్ ట్రెంచ్‌లు (ఎస్ జి టి)బోర్‌వెల్ రీచార్జ్ స్ట్రక్చర్లు,చెక్ డ్యామ్‌లు, గాబియన్ నిర్మాణాలు,సోక్ పిట్లు,రాక్ ఫిల్ డ్యామ్‌లు,ఈ అన్ని నిర్మాణాలు నీటి నిల్వ, భూగర్భజలాల పునః నింపు దల, సుస్థిర వ్యవసాయం ల క్ష్యంగా రూపొందించబడ్డాయి.



**కేంద్ర బృందం పరిశీలన %-% నాణ్యతకు ముద్ర**

జె ఎస్ జే బి కేంద్ర బృందం అడిలాబాద్ జిల్లాను స్వయం గా పర్యవేక్షించి, చేపట్టిన ప నులను ప్రత్యక్షంగా పరిశీలిం చింది. పని నాణ్యత, సమగ్రత ప్రభావాన్ని పరిగణలోకి తీసు కుని, జిల్లా జాతీయ స్థాయిలో 4వ స్థానం పొందేలా తీర్మానిం చింది.

**ప్రభావం %-% ప్రేరణ**

ఈ విజయం కేవలం బహుమ తి కాదు. ఇది ఒక ప్రేరణాత్మక కథనం జిల్లా కలెక్టర్ నేతృత్వం లో అధికారుల సమర్థత, మౌ లిక సదుపాయాల ప్రణాళిక అన్నీ కలిస్తే, నీటి కొరత ఉన్న ప్రాంతాన్ని కూడా అభివృద్ధి మోడల్‌గా మార్చవచ్చని అది లాబాద్ నిరూపించింది. ఈ బహుమతితో జిల్లాలో మరిన్ని నీటి మౌలిక సదుపాయాలు ని ర్మించేందుకు మార్గం వీలవు తుంది. అదే విధంగా, ఇది రా ష్ట్రంలోని ఇతర జిల్లాలకు కూ డా ఆచరణీయ మార్గదర్శకం గా నిలుస్తుంది.

**అభివృద్ధి మోడల్‌గా అది లాబాద్**

అడిలాబాద్ జిల్లా మరోసారి నిరూపించింది. పరిపాలన, ప ట్టుదల కలిసొస్తే సాధ్యం కానివి సు సాధ్యమవుతాయని, ఒక్కొ క్క చెక్ డ్యామ్, ఒక్కొక్క ట్రెం చ్, ఒక్కొక్క నీటి బొట్టులోనే ం మహత్తరమైన మార్పుకు దారి తీశాయి. జిల్లా కలెక్టర్ నేతృ త్వంలో, గ్రామీణ అభివృద్ధి అ ధికారుల పర్యవేక్షణలో, పం చాయతీ రాజ్ శాఖల చురుకైన భాగస్వామ్యంతో ఈ విజయం సాధ్యమైంది.

# వడ్డీ వ్యాపారులపై కొరడా...

ఝులి పించిన జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్

జిల్లావ్యాప్తంగా ఏకకాలంలో 43 బృందాలచే 13 మండలా లలో దాడులు


అధిక వడ్డీలతో రైతులు ప్రజల నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారు లపై కఠిన చర్యలు


వ్యవసాయ భూములు తాక ట్టు పెట్టుకుని, భూములు రా యించుకొని వడ్డీలకిస్తున్న వడ్డీ వ్యాపారులు

13 మండలాలలో దడులు.. 10 పోలీస్ స్టేషన్ లపరిధిలో 18 కేసులు నమోదు

ఆకస్మిక దాడులతో వడ్డీ వ్యా పారుల వద్ద నుండి ప్రామిసరీ నోట్లు, చెక్కులు, పాస్ బుక్కు లు, బాండ్ పేపర్స్, సేల్ డేట్స్ స్వాధీనం

నార్నూర్ లో బంగారం కొదువ పెట్టుకుని అధిక వడ్డీకిస్తున్న వ్యాపారి వద్ద నుండి 12 గ్రా ముల బంగారం,235 గ్రాముల వెండి స్వాధీనం






ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)

రైతులు అమాయక ప్రజల నడ్డి విరుస్తూ వారి రక్తాన్ని పిండి పీ డిస్తున్న వడ్డీ వ్యాపారులపై జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ మరోసారి కొరడా ఝు ళిపించారు.శుక్రవారం ఆదిలా బాద్ జిల్లాలో ఏకకాలంలో 13 మండలాలలో 43 బృందాలచే ఆకస్మిక దాడులు నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా వ్యా ప్తంగా 10 మండలాలలో దా దాపు 18 కేసులు నమోదు చే యడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలి పారు. వ్యవసాయ భూములు తాకట్టు పెట్టుకుని, వ్యవసాయ భూములు తమ పేర్లపై రాయిం చుకొని వడ్డీ నిర్వహిస్తున్న వడ్డీ వ్యాపారుల పై దాడులు చేశా రు. ఈ దాడులలో వడ్డీ వ్యాపా రాల వద్ద నుండి ప్రామిసరీ నో ట్లూ, బాండ్లు, చెక్కుబుక్కులు, ఖాళీ పేపర్స్, స్టాంప్ పేపర్స్, సేల్ డేట్స్, లాంటివి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలి పారు. ముఖ్యంగా నార్నూరు మండలంలో బంగారం కుదువ పెట్టుకొని అధిక వడ్డీకి డబ్బు ల ను ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తి వద్ద నుండి 12 గ్రాముల బంగారం 235 గ్రా ముల వెండి స్వాధీనం చేసుకొ ని, నార్నూర్ కు సంబంధించిన నిందితుడు ఉట్ల రవి, లక్ష్మీ ప్రసన్న జ్యువెలర్స్, పై కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లా ఎస్పీ ప్ర జలను మోసం చేసే వారిపై కఠి న చర్యలు తీసుకుంటూ అక్ర మార్కుల ఆటలు కట్టడి చేస్తు న్నారు. అసాంఘిక కార్యకలా పాలను పూర్తిగా రూపుమాపే దిశగా జిల్లా పోలీస్ యంత్రాం గం కృషి చేస్తుందని తెలిపారు. ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్లో రెండు కేసులు, ఆ దిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, తలమడు గు పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు,బజార్ హత్నూర్ పో లీస్ స్టేషన్ లో నాలుగు కేసు లు, బేల పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో మూడు కేసులు, గుడి హ త్నూర్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, నార్నూర్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ లో ఒక కేసు,ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసు లు మొత్తం 18 కేసులు నమో దయాయని వివరాలను ఎస్పీ వెల్లడించారు. ప్రజల అవసరా లను లబ్ధి చేసుకుంటూ వడ్డీ పే రుతో నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యా పారుల ఆగడాలను అరికట్టేలా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ శుక్రవారం ఇలాంటి ఆ కస్మిక తనిఖీలను చేపట్టడం జ రుగుతుందని, అధిక వడ్డీలకు ఇచ్చే వడ్డీ వ్యాపారులు ప్రజ లను మోసం చేయడం మాని వేయాలని సూచించారు.

# బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

కొమరం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ లతో కలిసి అన్ని శాఖల అధికారులతో బతుకమ్మ పండుగ సంబరాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా కొమురం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన ఆవరణలో బతుకమ్మ పండుగ వేడుకలను నిర్వహించాలని తెలిపారు. ఈ వేడుకలలో కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలలో బతుకమ్మ సంబరాలపై హొర్డింగ్ లు ఏర్పాటు చేయాలని, బతుకమ్మ ముగింపు రోజు



అధికారులు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బతుకమ్మ ఆడే ప్రదేశాలు, నిమజ్జనం చేసే చెరువులు, వాగుల వద్ద పారిశుధ్యం పనులు చేపట్టి వెలుతురు ఉండేలా విద్యుత్ దీపాలు ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మంచిర్యాల జిల్లలో రజకుల సమస్యలను పరిష్కరించాలి



మంచిర్యాల ,26,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )బీ

మంచిర్యాల జిల్లా నస్పూర్ జిల్లా సమీకృత కార్యాలయంలో చాకలి చిట్యాల ఐలమ్మ గారి 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పాలన అధికారి కుమార్ దీపక్ ,తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మంచిర్యాల జిల్లా నాయకులు కూడా హాజరు అయ్యారు . ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు తంగళ్ళపల్లి వెంకటేష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు జిల్లా పాలన అధికారి కి వినతిపత్రం ఇచ్చారు. రజకుల సమస్యలను పరిష్కరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగెపు హనుమంతు, జిల్లా ఉపాధ్యక్షులు ముస్కే చందర్, మందమర్రి మండల అధ్యక్షుడు పైతర ఓదెలు, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు నడిగోట తిరుపతి, మందమర్రి పట్టణ అధ్యక్షుడు గంగ రాజుల రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., రామగుండం కమీషనరేట్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**

మంచిర్యాల ,26,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )బీ



మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక అని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,అన్నారు ..తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా , అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్బంగా సీపీ మాట్లాడుతూ, పెత్తందార్ల దురాగతాలను,ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని, మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ , ఏ ఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ లు భీమేష్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం టెండర్ల దరఖాస్తుల స్వీకరణ కోసం ..

**మంచిర్యాల డే కేర్ సెంటర్ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా ఎక్సైజ్ శాఖ అదికారులు**



మంచిర్యాల ,26,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )



తెలంగాణ రాష్ట్రంలో మద్యం టెండర్లకు ముందస్తుగానే నోటిఫికేషన్ విడుదలైంది. ఈనెల 26 నుండి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అక్టోబర్ 23న లక్కీ డ్రా నిర్వహించి షాపులను కేటాయిస్తారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా మద్యం టెండర్ల దరఖాస్తులు స్వీకరించడానికి అనువుగా ఉన్న కార్యాలయాన్ని పరిశీలించారు . అందులో భాగంగా మంచిర్యాల పట్టణం గోదావరి రోడ్డులో లో ఉన్న వయో వృద్ధుల సంరక్షణ డే కేర్ సెంటర్ కార్యాలయాన్ని జిల్లా ఎక్సైజ్ శాఖ అదికారులు శుక్రవారం పరిశీలించారు .కార్యాలయం లో ఉన్న గదులు, వసతులను అక్కడి సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ కార్య వర్గం ను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎన్ఫోర్స్ మెంట్ సిఐ సమ్మయ్య , ఎక్సైజ్ శా బెల్లంపల్లి, లక్షెట్టిపెట్ సిఐ లు రాజేంద్ర ప్రసాద్ ,హరి , ఎస్ఐ శారద ,సిబ్బంది పాల్గొని కార్యాలయాన్ని పరిశీలించారు . ఈ కార్యక్రమంలో డే కేర్ సెంటర్ కార్య వర్గం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, ఈ.మహేందర్ రాజు , గౌరవ సలహాదారు రాళ్లబండి రాజన్న,రాజిరెడ్డి ,హనుమంత రావు, కే.ఎం.ఎస్ రెడ్డి,పాపారావు ,దేవిదాసు రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## ఈ నెల 28న నస్పూర్ కాలనీ ప్రెస్ క్లబ్‌లో పటేల్స్ ఆత్మీయ సదస్సు

నస్పూర్, సెప్టెంబర్26 (ప్రజాజ్యోతి)

మంచిర్యాల జిల్లా నస్పూర్ కాలనీలోని ప్రెస్ క్లబ్ లో ఈ నెల 28 న ఆదివారం పటేల్స్ ఆత్మీయ సదస్సు, పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పటేల్ ఎంటర్ప్రెన్యూర్స్ నెట్వర్క్(పెన్ ) ఆర్గనైజేషన్ కన్వీనర్ లేదాల భరత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సదస్సులో పలువురు వక్తలు పాల్గొంటారని , పటేల్ ఎంటర్ ప్రెన్యూర్స్ నెట్వర్క్ ఆద్వర్యంలో మున్నూరు కాపుల ఐఖ్యతకు, సామాజిక అభివృద్ధి కోసం, కాపులకు, యవతకు విధ్యా, వైద్యం, వ్యాపారాల్లో ప్రోత్సహించడానికి అవకాశాలను అందుబాటులోకి తేవడానికి కృషి చేయడం జరుగతుందన్నారు . రాజకీయాలకు అతీతంగా పెన్ సంస్థ కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపుల అభ్యున్నతికి, ప్రోత్సాహానికి ఈ సదస్సు ఎంతో ఉపయోగ పడుతుందని, పెన్ ఆర్గనైజేషన్ కాపులను ఒక వేధికపైకి తీసుకచ్చి అన్ని రంగాల్లో ముందుకు తీసుకెల్లి మన సామాజిక వర్గాన్ని భలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని వివరించారు. 28న నస్పూర్ కాలనీ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేస్తున్న మున్నూరు కాపుల ఆత్మీయ సదస్సు(అలాయ్ బలాయ్) కార్యక్రమానికి కులస్తులు అందరు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సామాజిక తనిఖీ లో బయటపడ్డ అక్రమలు


వాంకిడి,సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి )



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను శు క్రవారం నిర్వహించారు. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు ఉపాధిహామీ ఎంపీడీవ పనులపై బృందాలు తనిఖీలు నిర్వహించారు. డీఆర్‌డీవో పలు అంశాలపై మాట్లాడారు. సభ్యులు తనిఖీ నివేదికలను అధికారు లకు చదివి వినిపించారు. పంచాయతీ కార్యదర్శులు, టీఏలు సక్రమంగా విధులు నిర్వహించడం లేదన్నారు. పలు గ్రామాల్లో అన్ని రిజిష్టర్‌లను మెయింటన్ చేయడం లేదని తెలిపారు. అనంతరం డీఆర్‌డీవో మాట్లాడుతూ తనిఖీల్లో నిర్లక్ష్యం చేసిన కార్యదర్శులకు జరిమానాలు విధిం చినట్లు తెలిపారు. రికార్డుల పరంగా రూ.59550 పెనాల్టీ రీకవరీకి 168 784 అదేశించారు. ఎంపీడీవో ఏపీవో శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ ప్రైవేట్ హాస్పిటల్‌లో దళిత మహిళ మృతి %-% వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యుల ఆరోపణలు

కాగజ్‌నగర్, కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ సెప్టెంబర్ 26




కాగజ్‌నగర్ పట్టణంలోని రుద్ర అనే ప్రైవేట్ హాస్పిటల్‌లో ఒక దళిత మహిళ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం కలకలం రేపింది. ఈ మరణానికి వైద్యుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం అని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

ఘటన వివరాలు

సమాచారం ప్రకారం, పట్టణ పరిసర గ్రామానికి చెందిన 40 మోవర్క్ నిర్మల నిర్మల ఏళ్ల దళిత మహిళ అనారోగ్యంతో బాధపడుతుండగా, కుటుంబ సభ్యులు ఆమెను రుద్ర ప్రైవేట్ హాస్పిటల్కు తీసుకెళ్లారు. అయితే: ఆసుపత్రిలో డాక్టర్లు సకాలంలో స్పందించకపోవడంతో పరిస్థితి విషమించిందని బంధువులు ఆరోపించారు. “చికిత్స కోసం వేడుకున్నా వినిపించుకోలేదు. ఆక్సిజన్, ఇంజెక్షన్ కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చింది. నిర్లక్ష్యం వల్లే మా చెల్లెలు చనిపోయింది” అని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

హాస్పిటల్‌లో అవసరమైన సిబ్బంది లేకపోవడం, సదుపాయాలు కూడా తగినంతగా లేకపోవడం ప్రజల్లో ఆగ్రహానికి దారితీసింది.

**ప్రజల ఆగ్రహం**

మహిళ మృతి వార్త తెలుసుకున్న గ్రామస్థులు, బంధువులు హాస్పిటల్ ముందు గుమికూడి ఆందోళన చేపట్టారు. “ప్రాణాలతో ఆటలాడే ప్రైవేట్ హాస్పిటళ్లను కట్టడి చేయాలి” అంటూ నినాదాలు చేశారు.

**కుటుంబ సభ్యుల డిమాండ్లు**

బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలన్నారు. “హాస్పిటల్ అనుమతులను రద్దు చేసి విచారణ జరపాలి” అని ఆగ్రహం వ్యక్తం చేశారు.


**అధికారులు స్పందన**

పోలీసులు మృతదేహాని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు ఆరోగ్యశాఖ కూడా ప్రైవేట్ హాస్పిటల్‌పై విచారణ చేపట్టనుందని సమాచారం.

ఈ ఘటనతో కాగజ్‌నగర్ పట్టణంలో కలకలం రేగింది. ప్రజలు ఒకే స్వరంగా “డబ్బు కోసం ప్రాణాలను తాకట్టు పెట్టే ప్రైవేట్ హాస్పిటళ్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి” అని డిమాండ్ చేస్తున్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

మంచిర్యాల ,26,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)



మంచిర్యాల కార్పొరేషన్ పరిధిల శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ ఆర్ పి -3 గని పై జరుగుతున్నా దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా శుక్రవారం జరిగిన పొజా,హెూమం కార్యక్రమంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పాల్గొన్నారు .గనిపై కొలువుదీరిన దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు .

## మానవ సంబంధాల వారధి “యాత్రా దానం”

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి:

మానవ సంబంధాల వారధి – మానవత్వపు బహుమతి నినాదంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యాత్ర దానం కార్యక్రమం ద్వారా సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల డిపో మేనేజర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, అసిస్టెంట్ ఇంజనీర్ సధాకర్ లతో కలిసి యాత్ర దానం కార్యక్రమం గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనాధ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలు, మానసిక దివ్యాంగులు, ఆశ్రయం పొందుతున్న వారిని ఆహ్లాదకర ప్రాంతాలు, దేవాలయాలు,ఆధ్యాత్మిక ప్రదేశాలకు తీసుకు వెళ్లేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రారంభించిన యాత్ర దానం కార్యక్రమం ద్వారా దాతలు,స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, ప్రముఖులు తమ సేవలు అందించవచ్చని తెలిపారు. జీవితంలో ప్రత్యేకమైన, ఆనందకరమైన రోజులను ఇతరులకు శాశ్వతంగా గుర్తుండే విధంగా పండుగలు, దైవదర్శనాలు,విహారయాత్రలు, వైజ్ఞానిక యాత్రలకు యాత్ర దానాన్ని చేసి ఆనందాన్ని పంచవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని 73 మద్యం దుకాణాలకు గెజిట్ నోటిఫికేషన్

**...జిల్లా ఆబ్కారీ - మధ్య నిషేధ శాఖ అధికారి కె. జి. నందగోపాల్**

మంచిర్యాల ప్రతిని సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి:

జిల్లా పరిధిలోని 73 మద్యం దుకాణాలకు 2025– 27 సంవత్సరానికి గాను గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని జిల్లా ఆబ్కారీ – మధ్య నిషేధ శాఖ అధికారి కె. జి. నందగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మద్యం దుకాణాలు స్లాబ్ ల వారీగా 50 లక్షల రూపాయలు 15, 55 లక్షల రూపాయలు 17, 60 లక్షల రూపాయలు 13, 65 లక్షల రూపాయలు 28 లుగా నిర్ణయించడం జరిగిందని, 6 షెడ్యూల్ తెగల దుకాణాలు, 10 షెడ్యూల్డ్ కులాల వారికి, 6 గౌడ కులస్తులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. 21 సంవత్సరాలు పైబడిన వారు, ఎక్సైజ్ రెవెన్యూ బాకీ లేనివారు, కోర్టులలో దివాలా దారిగా పేర్కొనబడని వారు, గౌడ/ షెడ్యూల్డ్ కులములు/ షెడ్యూల్డ్ తెగల వారుగా రాష్ట్ర ప్రభుత్వం చేరీ చేయబడిన సర్టిఫికెట్లు గల వారు అర్హులని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి అక్టోబర్ 18 వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ పని దినాలలో కార్యాలయ పని వేళలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో గల సన్ షైన్ సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్, హైదరాబాద్ లోని కమిషనర్, ఆబ్కారీ – మధ్య నిషేధ శాఖ కార్యాలయంలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 23వ తేదీ ఉదయం 11 గంటలకు నస్పూర్ పోలీస్ స్టేషన్ సమీపంలోని పి.వి.ఆర్. గార్డెన్స్ లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 3 లక్షల రూపాయలుగా దరఖాస్తు రుసుము నిర్ధారించడం జరిగిందని, ఆసక్తి గల వ్యక్తులు ఒక ఎ4 దుకాణానికి ఎన్ని దరఖాస్తులు అయినా సమర్పించవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్, దరఖాస్తుదారుల సమక్షంలో వీడియో రికార్డింగ్ ద్వారా నిష్పక్షపాత పద్ధతిలో ఎంపిక ప్రక్రియ విధానం ద్వారా జరుగుతుందని, ఒక వ్యక్తి ఒకటి కన్నా ఎక్కువ దుకాణాలను పొందే వెసలు బాటు కల్పించడం జరిగిందని తెలిపారు. బ్యాంకు గ్యారంటీ విషయంలో మార్పులు చేయడం, లైసెన్స్ ఇన్స్టాల్మెంట్ విషయంలో మార్పులు చేయడం, కేటాయింపు పద్ధతిలో ఆసక్తికర మార్పులు చేయడం జరిగిందని, లైసెన్స్ రుసుము 6 ఇన్స్టాల్మెంట్లకు పెంచడం ద్వారా బ్యాంకు వారంటీని సమర్పించే విషయంలో వెసలు బాటు కలిగించడం, కావలసిన పెట్టుబడి మొత్తాన్ని 25 శాతానికి తగ్గించడం జరిగిందని తెలిపారు. అన్ని ఎ4 మద్యం దుకాణాలు వాక్ ఇన్ స్టోర్స్ గా బదలాయించుకునేందుకు వీలు కల్పించడం జరిగిందని, ఈ స్టోర్ లో అన్ని లిక్కర్ సంబంధిత వస్తువులను ఉంచవచ్చని, పర్మిట్ రూమ్స్ విధానంకొనసాగించబడుతుందని తెలిపారు. దరఖాస్తు తో పాటు 3 కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, స్వీయ ధ్రువీకరణ చేసిన పాన్ కార్డు, ఆధార్ కార్డు ప్రతులు, కుల ధ్రువీకరణ పత్రం గౌడ/ షెడ్యూల్డ్ కులములు/ షెడ్యూల్డ్ తెగల దుకాణాలకు దరఖాస్తు తో పాటు సమర్పించాలని తెలిపారు.

## భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ.



కౌటాల సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి.

భూమి నాది పండిన పంట నాది తీసుకెళ్లడానికి ఆ దొర ఎవ్వడు అంటూ బడుగు జీవుల రక్తాన్ని పీల్చే దొరలకు ఎదురొడి నిలబడిన. దిశాలి. చాకలి ఐలమ్మ. దొరల గుండెల్లో మంటలు రేపిన అగ్ని కణం. ఆమె తన అక్కుల కోసం జరిపిన పోరాటం .ప్రతిఘటన. మహిళ లోకానికి యువతరానికి ఆదర్శం భూమికోసం భుక్తి కోసం ప్రజలను కూడా కట్టిన ఆమె పోరాటపడిన స్ఫూర్తిదాయకం. తెలంగాణ సాయుధ రైత%శ% గాపోరాటానికి దారి చూపిన వీర వనిత ఆమె పేరు లేనిదే తెలంగాణ సహాయుదా రైతాంగం పోరాటం లేదంటే అతియే క్తి కాదు ప్రశ్నిస్తూ ప్రాణాలు పోతాయి అన్నంత భయంతో బతుకుతున్న నేటి తరానికి ఆమె మార్గదర్శి. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ల తప్ప అన్న ఆమె జీవితమే నిదర్శనం.

చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను కౌటాల గ్రామపంచాయతీ భవనంలో. రాచకొండ అశోక్ రజక సంఘ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో. కౌటాల ఎంపీడీవో అశోక్. కౌటాల మండల కార్యదర్శి సాయి కృష్ణ.బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బండి రాజేందర్. ఆత్రం భుమ య బిజెపి మండల ఉపాధ్యక్షుడు. ఎలుములే మధుకర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి. తదితరులు పాల్గొన్నారు..

## అటవీ భూములను ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు.

**అక్రమంగా వేసుకున్న 9 గుడిసెల తొలగింపు.ఎఫ్.డి.ఓ రామ్మోహన్**



జన్నారం,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి)

అటవీ భూములను ఆక్రమిస్తే వన్యప్రాణి చట్టం, అటవీ చట్టం ద్వారా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జన్నారం ఎఫ్.డి.ఓ రామ్మోహన్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని అటవీ శాఖ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కవ్వాల్ టైగర్ జోన్ లోని జన్నారం డివిజన్ ఇంధన పెల్లి రేంజ్ కవ్వాల్ సెక్షన్ లోని 249 కంపార్ట్మెంట్లో ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన పలువురు గిరిజనులు 3 సంవత్సరాలగా అక్రమంగా వేసుకున్న తొమ్మిది గుడిసెలను మంచిర్యాల జిల్లాలోని వివిధ డివిజన్లకు చెందిన అటవీ శాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ సహాయముతో వన్యప్రాణి చట్టాలు, అటవీ చట్టాలను అనుసరించి 10 టీమ్ లుగా ఏర్పడి తొలగించినట్లు తెలిపారు. అంతేకాకుండా వారు అక్రమంగా నరికిన దాదాపు 350 టేకు చెట్లు, అక్రమంగా వేసుకున్న తొమ్మిది గుడిసెల స్థలములో బెదురు మొక్కలను నాటుతామని తెలిపారు. అలాగే కందకాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. వారు మళ్లీ రాకుండా వారు వచ్చే దారులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అటవీ భూములను ఆక్రమించాలని చూస్తే అటవీ చట్టాలు వన్యప్రాణి చట్టాలను అనుసరించి వారి పైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జన్నారం, ఇంధనపెల్లి రేంజ్ అధికారులు సుష్మారావు, శ్రీధరా చారి లు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అవార్డు సాధించిన జిల్లా కలెక్టర్ ను సన్మానించిన అధికారులు



నస్పూర్,సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి

జల్ సంజయ్ జన్ భగీదారి అవార్డుకు మంచిర్యాల జిల్లా ఎంపిక కావడంలో విశేష కృషి చేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి మొక్కను అందజేశారు. జిల్లాలో పూర్తి అయిన 84 వేల 549 పనులను కేంద్ర బృందం తనిఖీ చేసిన అనంతరం జిల్లాలో భూగర్భ జలాల అభివృద్ధికై కృషి చేసినందుకుగాను మంచిర్యాల జిల్లాను అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి అవార్డు మంచిర్యాల జిల్లాకు రావడానికి కృషి చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పి. ఎం. కె. ఎస్. పై. సిబ్బంది పాత్ర చాలా ఉందని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించేలా కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎ.పి.ఓ.లు, ఈ.సి.లు, టి.ఎ.లు, సి.ఓ.లు, ఎఫ్.ఎ.లు పాల్గొన్నారు.

## ఎలుగుబంటి దాడిలో మృతి చెందిన నిరుపేద దంపతులు దూలం శేఖర్ సుశీల మృతదేహాలను పరిశీలించి

**అనాథలుగా మిగిలిన వారి పిల్లలకు ఓదార్చి ఆర్థిక సహాయం అందిం చిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు**

సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి న్యూస్‌బీ ప్రతినిధి కబీర్ అహ్మద్:



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండ లం లోని అచెల్లి గ్రామానికి పశువుల కాపారులు నిరు పేద ఆదివాసి దంపతులు దూలం శేఖర్,సుశీల మం. డలంలోని పెద్ద బండ ఫారె స్ట బీట్ సమీపంలోని భీమ న్న ఆలయం అడవిలో పశువులు మేపుతుండగా వర్షం పడుతున్న సందర్భం లో ఎలుగుబంటి దాడి చేసి మరణించడంతో వారి మృ తదేహాలను పరిశీలించిన సిర్పూర్(టి) ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కుటుంబ పెద్దలు తల్లి తండ్రిని అనాథలుగా మిగిలిన వారి పిల్లలు దూలం రాజేశ్వరి,మౌనిక, రోహిణి,రోహిత్, ఓదార్చి ప్రధాన సంతపం తెలిపి ధైర్యం కల్పిస్తూ ఆర్థిక సాయం చేశారు.అనంత రం సిర్పూర్(టి) శాసన సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఈ సందర్భం గామాట్లాడుతూ ప్రభుత్వం నుండి పూర్తిస్థాయిలో నష్ట పరిహారం అందించేందుకు కృషి చేస్తామని,వారి నలు గురు పిల్లల చదువుల కో సం సహకరిస్తామని హామీ ఇచ్చారు.కాగజ్నగర్ ఫారెస్ట్ డివిజన్లో అటవీ జంతువు ల దాడిలో అనేకమంది చనిపోతున్నారని,ఈ సమ స్యకు పరిష్కారం కనుగొనే విధంగా అటవీశాఖ అధికా రులు అధ్యయనం చేపడ తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లావణ్య, మాజీ జడ్పీటీసీ సత్యనారాయ ణ,ఒడ్డేటి నాని,శంకర్, అశోక్ ఆర్య,మహేష్, రంగన్న, అశోక్, ప్రశాంత్, సాయి, పోచం తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం




**జయశంకర్ భూపాలపల్లి :** పేదవారి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు రాష్ట్ర, ఐటి పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్స్ లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, మహిళ శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణమాసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించి వారు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. అనంతరంఅర్హులైన 300 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడం లక్ష్యంగా పోషణ మాసం కార్యక్రమ చేపట్టడం జరిగిందన్నారు.మరొకటి పేద వాడి సొంతింటి కల నెరవేర్చడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకుకు వచ్చి అర్హులైన లబ్ధిదారులకు నేడు మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందన్నారు.ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు, గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, అట్టి జాబితా ను గెజిటెడ్ అధికారులతో విచారణ నిర్వహించి నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు. నియోజక వర్గం వ్యాప్తంగా 3500 ఇళ్ళు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతి సంవత్సరం 3500 ఇళ్ళు మంజూరు చేసి నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. గతంలో ఇల్లు నిర్మాణం చేపట్టని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందించే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఒక్క ఇల్లు అందించలేదని తెలిపారు. మంజూరు అయిన ఇళ్లకు 5 లక్షలతో నిర్మాణము జరుగుతుందని, 4 విడతలుగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రతి సోమ వారం లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు రాకుండా మహిళా సంఘాలు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు.400 నుండి 599 ఎస్ ఎఫ్ ట్ వరకు ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. అంతకు మించి సైజు పెరిగితే బిల్లులు విడుదల కావని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కోసం ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే సిమెంట్ కూడా తక్కువ దరకు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళలకు 20వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. రైతు ఋుణ మాఫీ, విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచామని తెలిపారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు నేడు ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.ఒక ఇళ్లు నిర్మిస్తే ఒక కుటుంబాన్ని నిలబెట్టిన వాళ్లుగా నిలిచిపోతామని తెలిపారు. పేదోళ్లకు ఇబ్బందులు కలిగించే పనులు చేయొద్దని మారుమూల ప్రాంత ప్రజలకు సేవ చేయడానికి వచ్చారు సేవలు చేయాలని ప్రజలను మన్ననలు పొందాలని తెలిపారు. నిర్మాణంలో జాప్యం లేకుండా ఎంపీడీవోలు గృహ నిర్మాణ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఇల్లు నిర్మాణం ఆగిపోతే ఎంపీడీవోలు గృహ నిర్మాణ శాఖ అధికారుల వేతనాల నుంచి కోత విధిస్తా నని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రభుత్వ అధికారులు గానీ ఇతరులు ఎవరైనా లబ్ధిదారులను డబ్బులు అడిగితే పోలీస్ కేసు నమోదు చేయాలని సూచిం చారు. మీ ఆశలను నెరవేర్చాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిర ఇల్లు మంజూరు చేసిందని మంజూరైన ప్రతి లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవాలని సూచించారు. ర ఇల్లు నిర్మాణంతో సంతోషంగా ఉండాలని, మనం మనం గుర్తుకు రావాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. గెజిటెడ్ అధికారులతో విచారణ జరిపి పారదర్శకంగా అర్హులను ఎంపిక చేశామని తెలిపారు. ఏ. ఐ ద్వారా కూడా విచారణ చేపట్టామని తెలిపారు. లబ్ధిదారులు ఫోటో దిగిన చోట మాత్రమే ఇళ్లు నిర్మాణం చేపట్టాలని,4 విడతలుగా లబ్ధిదారులకు డబ్బు జమ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు త్వరిత గతిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని, ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాలు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు.అనంతరం చిన్నారుల కు అక్షరాభ్యాసం, గర్భిణీ లకు సీమంతం, కళ్యాణ్ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లోట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల సమ్మయ్య, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, మహిళా, శిశు సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేతా, సీడీపీఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# నెగ్గిన రేవంత్ పంతం..
# నవీన్ జూబ్లీహిల్స్ టికెట్!



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో కన్నుమూయడంతో.. ఆ నియోజకవర్గంలో ఉపఎన్నిక అనివార్యమైంది. స్థానిక ఎన్నికల కంటే ముందే అక్కడే ఉప ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందువల్లే వేగంగా అడుగులు వేస్తోంది. జూబ్లీహిల్స్ లో భారత రాష్ట్ర సమితి తరఫునుంచి మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పోటీలో ఉన్నారు. సహజంగా ఇక్కడ పోటీ కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్య ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దానికి తగ్గట్టుగానే అక్కడ ఈ రెండు పార్టీల అభ్యర్థులే జోరు చూపిస్తున్నారు.గులాబీ పార్టీ అభ్యర్థి ఖరారు కాగా.. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు అనే ఉత్కంఠ ఇప్పటివరకు కొనసాగింది. అయితే ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని అనేకమంది ఆశావహులు రంగంలో ఉన్నారు. క్రికెటర్ అజారుద్దీన్, ఇంకా కొంతమంది తమ తమ ప్రయత్నాలు చేశారు. అదే అజరుద్దీన్ ను తెలివిగా ముఖ్యమంత్రి తప్పించారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి పోటీ నుంచి లేకుండా చేశారు. ఇక మిగతా వారిపై కూడా అదే స్థాయిలో రేవంత్ తన స్టైల్ రాజకీయం ప్రదర్శించారు. దీంతో రేవంత్ కు తిరుగులేకుండా పోయిందిప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫునుంచి నవీన్ యాదవ్ కు టికెట్ లభించినట్టు తెలుస్తోంది. అధికారికంగా మరికొద్ది క్షణాల్లోనే ప్రకటిస్తారని సమాచారం. నవీన్ యాదవ్ గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేశారు. స్థానికంగా ఈయనకు మంచి పేరు ఉంది. పైగా విద్యాధికుడు. రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడం.. కలిసి వస్తాయని తెలుస్తోంది. దీనికి తోడు కవిత కూడా తన తరఫున అభ్యర్థిని పోటీలో ఉంచుతారని ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనప్పటికీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు రెఫరెండం అని గులాబీ పార్టీ నాయకులు అంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఎన్నిక జరిగింది. ఆ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను సాధించడం విశేషం.

# ఈడీ చేతికి సృష్టి కేసు




**హైదరాబాద్ :** ఆ మధ్య తెలంగాణలో అక్రమ సరోగసి.. చిన్నపిల్లల అమ్మకం.. చిన్నారుల అక్రమ రవాణా వంటి అభియోగాలతో.. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ఈ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ కు సంబంధించి ఇప్పుడు మరొక విషయం వెలుగులోకి వచ్చింది. అది కాస్త ఏకంగా కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులకే దిమ్మతిరిగేలా చేస్తోంది.అక్రమ సరోగసి, చిన్నపిల్లల అక్రమ రవాణా, చిన్నారుల అమ్మకం వంటి అభియోగాలతో సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ పై రకరకాల కేసులు నమోదైన విషయం తెలిసిందే. అయితే ఈ వ్యవహారంలోకి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. దర్యాప్తు బదులు పెట్టింది పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా కీలక విషయాలను బయటపెట్టింది.. సరోగసీ పేరుతో పిల్లల ట్రాఫికింగ్కు పాల్పడిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాల వ్యవహారంలోకి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగప్రవేశం చేసింది. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ మోసాలు వెలుగులోకి వచ్చిన తర్వాత.. నమోదైన ఎఫ్ఐఆర్ల ఆధారంగా ఈడీ అధికారులు కూడా ఈసీఐఆర్ను నమోదుచేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని తొమ్మిది చోట్ల ఈడీ అధికారులు గురువారం సోదాలు చేపట్టారు. మనీలాండరింగ్ కోణంలో చేపట్టిన ఈ సోదాలు తెలంగాణలోని హైదరాబాద్, ఏపీలోని విజయవాడ, విశాఖపట్టణంలో గల తొమ్మిది సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లు, పలువురు వైద్యుల ఇండ్లలో కొనసాగాయి.సంతానం లేని దంపతుల నుంచి సరోగసీ పేరుతో డాక్టర్ నమ్రత భారీగా నగదు వసూలుచేసినట్టు సిట్ విచారణలో వెల్లడైంది. అబార్షన్ కోసం దవాఖానకు వచ్చే గర్భిణీలకు నగదు ఆశ చూపి ప్రసవం తర్వాత వారి పిల్లలను డాక్టర్ నమ్రత కొనుగోలు చేసేవారని విచారణలో తేలింది. అనంతరం సరోగసీ ద్వారా పుట్టిన బిడ్డగా పిల్లలు లేని దంపతులను నమ్మించి పెద్ద ఎత్తున నగదు వసూలు చేశారని తేల్చారు. నాలుగేండ్లలో దాదాపు రూ.500 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్టు సిట్ అధికారులు గతంలోనే గుర్తించారు. సికింద్రాబాద్తోపాటు విశాఖపట్టణంలో ఫెర్టిలిటీ సెంటర్ల ద్వారా ఈ దందా కొనసాగించారనే ఆరోపణపై విచారణ చేస్తున్నారు. సరోగసి పేరుమీద పిల్లల అక్రమ రవాణా.. మనీ లాండరింగ్ కు పాల్పడినట్టు కేంద్ర దర్యాప్తు సంస్థ గుర్తించింది. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో వేగంగా 500 కోట్ల లావాదేవీలను ఈ సంస్థ జరిపినట్టు గుర్తించింది. అదే కాదు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతను ప్రశ్నించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి నమ్రత మొదట్లో టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ను సక్రమంగా నిర్వహించినప్పటికీ.. ఆ తర్వాత డబ్బు సంపాదన కోసం అడ్డదారులు తొక్కినట్టు సమాచారం. పేద మహిళలను టార్గెట్ చేసి వారిద్వారా సరోగసి నిర్వహించే వాళ్ళని.. పిల్లలను అక్రమంగా రవాణా చేసే వారిని.. సంతానం లేని దంపతులను టార్గెట్గా చేసుకొని.. పిల్లలు ఇస్తామని చెప్పి భారీగా దండుకునేవారని వెలుగులోకి వచ్చింది. అంతేకాదు వసూలు చేసిన డబ్బులు మొత్తం అక్రమ మార్గంలో వివిధ ప్రాంతాలకు తరలించారని సమాచారం.ఇవన్నీ కూడా కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణలో వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో సృష్టి వ్యవహారం మరింత సంచలనంగా మారే అవకాశం కనిపిస్తోంది. నమ్రత వెనుక ఎవరున్నారు? ఇలా వసూలు చేసిన డబ్బులను ఆమె ఏం చేశారు? ఎక్కడెక్కడ పెట్టుబ డులుగా పెట్టారు? ఆమెకు బినామీలుగా వ్యవహరించిన వ్యక్తులు ఎవరు అనే కోణాలలో కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులు విచారణ జరుపుతున్నారు. మొత్తంగా చూస్తే సృష్టి వ్యవహారం సాదాసీదా కేసు కాదని.. ఇందులో అనేక సంచలన విషయాలు ముడిపడి ఉన్నాయని తెలుస్తోంది.

## ఎలుగుబంటి దాడిలో పశువుల కాపారులు గిరిజన దంపతులు దూలం శేఖర్ సుశీల మృతి

అనాధలుగా మిగిలిన పిల్లలు దూలం రాజే శ్వరి, మౌనిక, రోహిణి రోహిత్

పరామర్శించిన ఎమ్మెల్సీ దండే విటల్ భార్యాభర్తల మృతి చాలా బాధాకరం మీ కుటుంబాన్ని అండగా ఉంటాం

కుటుంబ సభ్యులకు 20 లక్షల పరిహారం అంద జేత కుటుంబ సభ్యులకు ఉద్యోగంతో పాటు ఇంది రమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ



సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:బి

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలోని ఆచెల్లి గ్రామానికి చెందిన పశువుల కాపారులు దూలం శేఖర్ సుశీల అనే నిరుపేద ఆది వాసి దంపతులు రోజు మాదిరిగానే పశువులను ఇంటికి తీసుకువెళ్లి పశు వులు గ్రామానికి వచ్చిన పశువుల కాపరులు మా త్రం ఇంటికి తిరిగి రాలేక పోవడంవల్ల అడవిలో పరిశీలించిన దొరకకపో వడంతో పోలీసులకు, అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు వేశారు.కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారి చరవాణి ఆధారంగా పెద్దబండ బీట్ అటవీ ప్రాంతంలో మల్లన్న గుడి సమీపంలోపోలీసులు,అటవీ శాఖ అధికారులు అడవి ని పరిశీలించి వారి మృత దేహాలను కనుగొన్నారు.

అనుమానాస్పద స్థితిలో విగత జీవులుగా మృతి చెంది ఉన్న దూలం శేఖర్, సుశీల దంపతుల మృత దేహాలను ప్రభుత్వ సమా జిక ఆసుపత్రికి తరలించిన అనంతరం అటవీ శాఖ అధికారులు, పోలీసులు పర్యవేక్షించి పలు కోణాల్లో సమీక్ష దర్యాప్తు ముమ్మరం చేసి కేసు నమోదు చేశారు. డీఎస్పీ వహీద్ ఉద్దీన్ ఆదేశాల మేరకు సీఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పలు మండలాల ఎస్సైలు, సిబ్బందితో భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు.

ఎలుగుబంటి దాడిలో మృతి చెందిన దూలం శేఖర్, సుశీల దంపతుల పిల్లలకు ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ అటవీశాఖ అధికారులతో కలిసి బాధి త కుటుంబ సభ్యులకు 20 లక్షలు తక్షణ సాయం అందించి దర్యాప్తు చేస్తు న్నామని అన్నారు.పోస్టు మార్టం నివేదిక అనంతరం పూర్తి సమాచారం అందు తుందని అన్నారు.మృతి చెందిన దూలం శేఖర్, సుశీల అనే నిరుపేద ఆది వాసీ దంపతుల మృత దేహాలను ప్రమార్శించిన ఎమ్మెల్సీ దండే విఠల్ వారి పిల్లలను ఓదార్చారు ఆత్మస్థైర్యం కోల్పోకూడ దని ధైర్యంగా ఉండాలని మీకు అండగా మేము ఉం టామని భరోసా కల్పించా రు ప్రభుత్వం ద్వారా పూర్తి సహకారం అందిస్తాం అని ఎమ్మెల్సీ దండేవిటల్ అన్నారు. మృతి చెందిన దూలం శేఖర్, సుశీల దం పతుల మరణ సమాచా రం.ఇంచార్జ్ మంత్రి జూ పల్లి, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ లకు అందిం చారు.వెంటనే స్పందించిన మంత్రులు ఇద్దరు దంపతు లకు చెరో పది లక్షల రూపా యలు పరిహారం అందించి కుటుంబంలో ఒకరికి ప్రభు త్వ ఉద్యోగంతో పాటు ఇం దిరమ్మ ఇళ్లు,మంజూరు చేసి మీ కుటుంబానికి తోడుగా ఉంటామని ఎమ్మెల్సీ దండేవిట్టర్ హామీ ఇచ్చారు. మృతి చెందిన దూలం శేఖర్ సుశీల దంపతులకు నలుగురు సంతానం దూలం రాజేశ్వరి,మౌనిక,రోహిణి, రోహిత్ అనాథులుగా మిగిలారు.ఈ కార్యక్రమం లో సీడం గణపతి,మాజీ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సోహెల్ అహ్మద్,నాయకులు అఫ్సర్ ఖాన్, అమిన్ ఉద్దీన్,షాహిద్ మాలిక్, ముఖిద్ తరుణ్,నాయకు లు ఎల్ములే కిషోర్,తరుణ్ నరిగే రాజు తదితరులు ఎమ్మెల్సీ దండే విటల్ వెంట ఉన్నారు.

## స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** ప్రిసైడింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణనిబం ధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండాపోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ. హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే

**వనపర్తి :** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం పలు శుభకార్యాలకు హాజరయ్యారు.ఐదు మంది యువకులు కలిసి వనపర్తి పట్టణంలోని టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్డు పై ఏర్పాటు చేసుకున్న స్కూటీల విక్రయ షోరూంను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి అవకాశాలను అందుపుచ్చుకున్న యువకులను ఎమ్మెల్యే అభినందించారు. సమిష్టిగా ఏర్పాటు చేసుకున్న ఈ షోరూం వలన ఈ యువకుల భవిష్యత్తు బాగుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.